REGD No. H- ND 88

14 పేజీలు 75 పైసలు

18-6-1982 శుక్రవారం

ప్రఖ్యాతిగాంచిన
అన్ని మిల్లుల
సూటింగులు
షర్టింగులు
|
మాడర్న్ స్టోర్సు
ట్రంకురోడ్ - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రొంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.
Rtn. డి. సి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

# ముఖ్యమంత్రికి లభించిన స్వేచ్ఛ ఏమిటి?

ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ అనుకున్నట్లే 12 న ఢిల్లీ వెళ్ళారు. మరు రోజే తిరిగివచ్చారు. ఆయనవెంట పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు చిత్తూరుదాసు, ముఖ్యమంత్రి ముఖ్యసలహాదారు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డికూడ ఢిల్లీ వెళ్ళారు.

వెంకట్రామ్, దాసు కలిసే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో మాట్లాడుదామనుకున్నారు. కాని ఎవరిమటుకు వారు విడిగా ఆమెతో చర్చలుజరిపారు.

శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చల అనంతరం వీరిరువురుకూడ సంతృప్తి వ్యక్తంచేశారు. వీరిరువురి ఢిల్లీ పర్యటనలకు, ముఖ్యంగా ముఖ్యమంత్రి వెంకట్రాం ఢిల్లీ చర్చలకు ఈసారి చాలా ప్రాధాన్యం

## ఉన్నతాధికార కమిటీ రద్దుకాలేదు- మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ జరగలేదు!

ఏర్పడింది. పలువురు సీనియర్ మంత్రులతో అభిప్రాయభేదాలు ఏర్పడడం, ముఖ్యమంత్రి ముఖంమీద కొట్టినట్లుగా అధిష్ఠానవర్గం ఉన్నతస్థాయిపార్టీ కమిటీని ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రంలో భూమి ఆక్రమణల ఆరోపణల ప్రభంజనం వీస్తున్నది. ఇటువంటిస్థితిలో ఢిల్లీ వెళ్ళిన. వెంకట్రామ్ సహజంగానే రాష్ట్రంలో నెలకొన్న రాజకీయపరిస్థితులను, తమ మంత్రివర్గ సహచరులు కొందరి కార్యకలాపాలను శ్రీమతి ఇందిరాగాంధికి ఎరుకపరచారు. భూమిఆక్రమణల విషయంలో పార్టీప్రతిష్ఠను కాపాడుతామని ముఖ్యమంత్రిచెబితే శ్రీమతి ఇందిరాగాంధి ఎందుకు కాదంటారు? ముందుకు సాగిపొమ్మనే చెబుతారు. పార్టీప్రతిష్ఠ అందరికంటె ఆమెకేముఖ్యం. తాము తీసుకొం

—కొరవ 7 వ పేజీలో

పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలు

# ఈసారి ఒకటి నెల్లూరు- ఇంకొకటి చిత్తూరు?

1976 నాటి వేడి హుషారు ఈసారి బొత్తిగా కనపడటంలేదు. సమవుజ్జీ అభ్యర్థులుంటే, నువ్వా నేనా అని పోటీపడుతుంటే అప్పుడు రంజుగావుంటుంది ఎన్నిక. అదిగాక ఎన్నికలో రాజకీయపార్టీలు తల దూర్చినా పట్టుదలలు బలంగావుండేవి. గతపర్యాయం పట్టభద్రుల స్థానానికి సంబంధించి ఇవిరెండూ వుండినవికాబట్టి ఎన్నిక అనిపించింది, రక్తికట్టింది ఈసారి ఇవిరెండూ లేవు. అందువల్లనే ఎన్నిక సమీపిస్తున్నా నిశ్శబ్దంగా, చప్పగావుంది.

ఉపాధ్యాయ స్థానానికి సంబంధించి అప్పుడూ ఇప్పుడూ ఒకటే, వారిసంఘాలు, వ్యక్తులకే ఈ ఎన్నిక పరిమితం. అందువల్ల యితరులకు ఆసక్తి తక్కువ.

ఈసారి పట్టభద్రుల స్థానానికి నామి



జి. రామమూర్తి

నేషా వేసిన ఎనిమిదిమందీ చెక్కుచెదర కుండావున్నారు: ఒక్కరూ విరమించుకోలేదు. ఉపాధ్యాయ అభ్యర్థుల్లో మాత్రం

—కొరవ 7 వ పేజీలో

OWN YOUR OWN FLAT ON EASY INSTALMENTS
ALMOST AT THE COST OF SITE

**Raghava Deluxe Apartments**

TWO BEDROOM FLAT WITH ALL MODERN AMENITIES
IN A GOOD NEIGHBOURHOOD
AND
SPECIALLY DESIGNED TO KEEP STRICT PRIVACY BETWEEN APARTMENTS

Located at **TEKKEMITTA** Next to the residence of Sri Ponnaluru Seetharami Reddy

ARCHITECTS
M/s SRINIVASA ENTERPRISES
MADRAS

STRUCTURAL CONSULTANT
SRI ALEX JACOB
B. E., M. TECH., MIE (AUST)
MADRAS

ENGINEER-IN-CHARGE
SRI T. KODANDARAMIREDDY
B. E. M. I. E.
NELLORE. Phone : 3662

**Contact For Further Details**

Sri K. Vijayakumar Reddy, Managing Partner, RAGHAVA ENTERPRISES,
NELLORE Phone : 3119 NELLORE, 92 KOVUR.

— SELLING AGENTS —

*Ashoka Inrernational Travels & Traders*

Opp. MADHAV THEATRE, R. R. STREET, NELLORE. Phone; 4507



11 తేది నెల్లూరులో గొప్పగా జరిగిన కాంగ్రెస్ 'వర్కర్ల' సభ చిత్రాలు : ఎడమ-గంభీరమైన ముఖద్వారం; మధ్య-తల్లితనయుల (ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ) ఛాయలలో వేదిక మీద పెద్దలు, ఉపన్యసిస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ; కుడివైపు-ఇసుక వేస్తే రాలనంతగా హాజరైన కాంగ్రెస్ అభిమానులలో ఒక భాగం.

# తామేమో బుద్ధిమంతులట-
# తమ మధ్య పత్రిక లేతగవులు పెడ్తున్నదట!

మొత్తానికి రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీని 'జిల్'చేశాడు: ఆయనమీద తనముద్రను, నెల్లూరు ముద్రను మాసిపోనట్టుగావేశాడు. ప్రణబ్‌ముఖర్జీ అంటే కేవలం ఆర్థికమంత్రి కాదు; ఆ లెక్కకొస్తే గతంలో ఎంతమంది ఆర్థికమంత్రులుగాలేరు? ఈనాడు ప్రణబ్ కాంగ్రెస్ నాయకత్వంలో 'నంబర్ టు' నాయకుడు: అంటే ప్రధాని ఇందిరా గాంధి తర్వాతి వాడన్నమాట: అంటే ఆయన మాటకు ఇందిరాగాంధీవద్ద అంత విలువన్నమాట. దీన్ని మనసులో పెట్టుకుంటే ప్రణబ్‌కు సింహపురి బ్రహ్మరథం పట్టడంలోని అంతర్యం అర్థమవుతుంది.

అంతేకాదు; రాష్ట్ర వ్యవహారాలలో మంచిగాగాని, చెడ్డగాగాని ఒకమాట చెప్పడానికి ముఖ్యుడు- అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణరావు. ఆయన్ను రప్పించడంలో కూడా విశేషముంది.

ఇదేకాదు; ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాం అధికారానికి వచ్చినతర్వాత నెల్లూరికి రావడం ఇదే ప్రథమం. 3 తేది 'ఐక్యతారైతు' కార్యక్రమానికి రావలసింది: జనార్దనరెడ్డి రాకుండాచేశాడని మేమనంకాని, జనార్దనరెడ్డికోసం రాలేదని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. అప్పుడు అదే జనార్దనరెడ్డి పిలుపుతో వచ్చాడు. ఆయనరాక అంతర్యం ప్రణబ్ ముఖర్జీ కావచ్చు; కాని వచ్చింది జనార్దన రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికు. ముఖ్యమంత్రి సాధారణంగా మొదటిసారి ఒక్కొక్కడే మంది మార్బలంతో వస్తాడు: అఖండమైన స్వాగత సత్కారాలందుకుంటాడు: ఆ వైభవాన్ని జిల్లామీద వదిలివెళ్తాడు; ఇదీ సాంప్రదాయం; ఆ పదవికి వున్న ప్రత్యేకత, ప్రాధాన్యత అది. భవనంవారుమాత్రం అందరిలో ఒకడుగా, అందరినీడనమాముగా వచ్చిపోయాడు అంటే మొదటివాడు కాకుండా, రెండవవాడయ్యాడన్నమాట!

కూడా నెల్లూరులో జనార్దనరెడ్డి వేదిక మీదచేశారు.

వీటన్నిటినీ రాష్ట్రరాజకీయాల తాకా పరిణామంగానో, లేక రాష్ట్రరాజకీయాలలో వచ్చినమార్పుగానో, లేక, భవిష్యత్ సూచనగానో మేము చిత్రించదలచడం లేదుగాని, జనార్దనరెడ్డి రాజకీయ వైదుష్యానికి, రాజనీతిజ్ఞతకు నిదర్శనమనిమాత్రం ఊహిస్తున్నాము.

ఇక ఈఅంతరంగిక రాజకీయాలు వదిలేసి అసలు సంగతికివస్తాం-

11తేది వర్తకసంఘంలో కాంగ్రెస్ వర్కర్లసభ అంటూ ఏర్పాటైంది. ఆకాశమంత పందిరి, భూదేవిఅంత వేదిక ,కనువిందుచేసే అలంకరణాది విపులమైన ఏర్పాట్లు- మనస్సే కాదు, నాయకులను కూడా ముగ్ధులను చేసివుంటాయి ఏర్పాట్లు

—కొరవ 11 పేజీలో

## నెల్లూరులో మంత్రులు సుద్దులు

### తిరునాళ్ల అంగళ్లు!

కొత్తగా పుడుతున్న పార్టీలను తిరునాళ్ళకువచ్చే అంగళ్ళుగా శ్రీ జనార్దనరెడ్డి అభివర్ణించాడు. తిరునాళ్ళకు ఎన్నెన్నో అంగళ్ళు వస్తాయి; తిరునాళ్ళ అయిపోగానే అవీ వెళ్ళిపోతాయి. ఎన్నికల సమయం వచ్చేటప్పటికి కొత్త కొత్త పార్టీలు పుట్టుకొస్తాయి; ఎన్నికల తర్వాత అవి అంతరిస్తాయి. కాంగ్రెస్ ఒక్కటే స్థిరంగా, సామాన్య ప్రజాహితంగా వున్న పార్టీ- అన్నాడు జనార్దనరెడ్డి. చక్కని పోలిక!

మొన్న నాయకత్వంలో జనార్దన రెడ్డికో పాటీపడినవ్యక్తి మన ఆర్థిక మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు; ప్రభాకరరావుకు కుడిభుజంగా పనిచేసినవాడు సహకారమంత్రి శ్రీ అమరనాథ రెడ్డి. కార్మికమంత్రి శ్రీ వెంకటస్వామి అను బంధం ఈపరిలేకుండికి లోతుగా వెళ్ళయదురావి, జనార్దనరెడ్డికి అంత అనుకూలుడు కాదేమోననుకుంటాము. ఇదంతా పూర్వపు విషయం. మొన్న వీళ్ళంతా


సింహపురి పట్టణంలో మరొక
ఆధునిక క్లినికల్ లేబొరేటరీ

నాగార్జున క్లినికల్ లేబొరేటరీ

రూప్‌కళా టెక్స్‌టైల్స్ మిద్దెమీద
జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు.
ఫోన్ : 5729 పి.పి.

16-6-82 తేది ప్రారంభించినాము

అనుభవజ్ఞులైన టెక్నీషియన్లు, ఆధునిక పరికరాలతో రక్తము, మలము, మూత్రము గల్ల తదితర పరీక్షలన్నీ శాస్త్రీయంగా చేసి యిస్తాము.

— మేనేజింగ్ పార్ట్‌నర్స్ —
డా॥ పి. ఎస్. ఆర్. కె. మూర్తి ఎం.బి.బి.ఎస్
డా॥ బి. మాలకొండయ్య జి.సి.బి.ఎం.
బి. శ్రీనివాసరావు (మెడికో)
పి. నాగరాజ.



మీ పిల్లలను మరపించే
అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల
యూనిఫారం వస్త్రాలు,
రంజాన్ పర్వదినంలో
మీ ఇంటిల్లిపాదినీ మురిపించే
రంగురంగుల వస్త్రాలు
మిల్లు ధరలకే లభిస్తాయి.

25% నుండి 45%
వరకు స్పెషల్ డిస్కౌంట్
కొద్దిరోజులు మాత్రమే

ఫ్యాషన్లకు పేరొందిన
VIMAL
విమల్ మిల్లుకు అథరైజ్‌డు షోరూం :

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి -:- నెల్లూరు
ఫోన్ : 5420

# నెల్లూరు కబుర్లు
## విలేకరుడు

### అనుకూల కాలం

కాలం వ్యవసాయానికి అనుకూలంగా వచ్చింది; వ్యవసాయానికేకాదు, తీవ్రమవుతుండిన మంచినీటివసతి పరిష్కారానికి కూడా ఇది దోహదకారి.

ఈ వారంలో మూడురోజులు సాయంకాలం పూట వర్షంపడింది, ఒకటిన్నర పదును వుండవచ్చు. ఏటికి నీళ్ళుకూడా వచ్చాయి. గతసంవత్సరం ఏకాదశి ముందుమిగలగా, ఈ సంవత్సరం ఏరు ముందడుగువేసింది. రైతుల వదనాలు వికసించాయి.

ఫిల్టర్ పాయింట్లలో నీళ్ళు తగ్గాయి; వేసినపైర్లు ఎండిపోతాయేమోననే భయాందోళనలు వుండినాయి. దొరువులు, గుంటలు ఎండిపోయాయి; పశువులకు కూడా నీళ్ళు లేకుండాపోయాయి. గుడ్డలు వుతకడానికి చాకళ్ళకు నీళ్ళులేవు. అన్నిటికీ మించి డెల్టా గ్రామాలలో కూడా బావులు ఎండిపోయి మంచినీటి ఎద్దడి ఏర్పడింది. ప్రకృతి కరుణించకుంటే పరిస్థితి గడ్డుగా పరిణమించేది. అందుకే ఈ వర్షానికి, ఈ ఏటికి స్వాగతంపలుకుదాం; ధన్యవాదాలు చెప్దాం!

### దౌర్జన్యం

రాష్ట్ర అటవీ అభివృద్ధిసంస్థ ప్లాంటేషన్ మేనేజర్ శ్రీ టి. జయశంకర్‌ను పోలీసులు చితకకొట్టారట; అతనిప్పుడు పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

దీనివెనుక కొంతకథవుంది. 11 తేది ముఖ్యమంత్రిరాక సందర్భంగా వి. ఆర్. కాలేజిప్రాంతంలో ట్రాఫిక్‌నునిలబెట్టేగారు. కాన్వాయ్‌వచ్చే సమయంలో జయశంకర్ మోటార్‌సైకిల్‌మీద ఆకార్లకు ఎదురు వచ్చాడట. బందోబస్తులోవుండిన మూడవ టౌనుపోలీసు సబిన్స్‌పెక్టరు ఎల్. సత్యనారాయణ అయన్ను ప్రక్కకు తొలగి పొమ్మన్నికేకలేశాడట. అది జయశంకర్‌ను నొప్పించినట్లుంది

దానిమీదట ఆరోజు సాయంత్రం జయశంకర్ పోలీసుస్టేషనుకుపోయి, ఎస్.ఐ. లేకపోయేసరికి ఒక కానిస్టేబిల్‌ను వెంటబెట్టుకొని ఇంటికి వెళ్లాడట. అక్కడ, ఉదయం తనను అవమానించినందుకు ఎస్. ఐ. తో గొడవపడ్డాడట. "నువ్వు రెండుస్టార్ల ఆఫీసరువైతే, నాకు మూడు స్టార్లున్నాయని" దబాయించాడట. ఆ ఘర్షణ మాటల్లోనేకాకుండా, చేతులు కలుపుకొనేదాకా పోయిందట. ఈలోగా బయటవుండిన కానిస్టేబిళ్ళువచ్చి, జయశంకర్‌ను స్టేషనుకు లాక్కెళ్ళారట. ఆ రాత్రంతా అక్కడేవుంచి, చితకగొట్టారట. మరసటిరోజు వాళ్లే తీసుకొనిపోయి ఆస్పత్రిలో చేర్చారు.

ఇదీ జరిగింది. ఈసంఘటనలో మేము ఇరువురినీ సమర్థించలేకున్నాము. తప్పు ఇద్దరిలోనూ వుంది. వి. వి. ఐ. పి. ల బందోబస్తు హడావుడిలో ఎస్. ఐ. కొంత దురుసుగానే మాట్లాడివుండవచ్చు. అంత మాత్రానికి, ఆ ఫారెస్టు ఆఫీసరు ఆ ఎస్. ఐ. ఇంటికి పోయి ఘర్షణ పడాల్నా? పదిమంది ఎదుట పోలీసు అధికారిమీద చేయిచేసుకోవడం ఒక ప్రభుత్వాధికారి చేయదగిన పనేనా? ఆ ఎస్. ఐ. మీద ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసివుంటే సరిపోదా? ఏమైనా ఇది నిస్సందేహంగా తొందరపాటే!

పోతే ఎస్. ఐ. కూడా సాటి అధికారి అనికూడా చూడకుండా ఇంతగా కొట్టడం తప్పేగదా! అసలు ఒకర్నికొట్టే అధికారం పోలీసులకెవరిచ్చారు?

జయశంకర్‌ను 13, 14 తేదులలో మేజిస్ట్రేట్‌ముందు హాజరుపెట్టారు. 14 రాత్రి అతడ్ని జైలులోనే వుంచారట. అది కొన్ని అపోహలకు దారితీసింది. 15 తేది జయశంకర్‌కు బెయిల్ లభించింది: అతనిప్పుడు క్షేమంగావున్నారు. కిడ్నీ చెడిపోయిందనడంకూడా అపోహే!

దురదృష్టకరమైన సంఘటన యిది. దీన్ని పెద్దది చేయకుండా అధికారులు జోక్యంచేసుకొని సర్దుబాటుచేస్తే మంచిది.

### పరీక్షా ఫలితాలు

10 తరగతి పరీక్షాఫలితాలు నూరు శాతం వచ్చిన స్కూళ్ళని మాత్రమే ఇస్తున్నాము. మిగతావి పైవారం. ఇప్పటి వరకు పంపనివారు, వెంటనే పంపితే ప్రచురిస్తాము.

| స్కూలు | పరీక్షకు కూర్చున్న వారు | పాసైన వారు | శాతం |
|---|---|---|---|
| కావలి-సర్వోదయ బాలుర | 150 | 150 | 100 |
| మైపాడు ఆశ్రమ పాఠశాల | 27 | 27 | 100 |
| రేపూరు | 60 | 60 | 100 |
| చింతలపాళెం | 33 | 33 | 100 |
| సర్వాయపాళెం | 9 | 9 | 100 |
| పాతమోపూరు | 34 | 34 | 100 |
| ఈటుకూరు | 23 | 23 | 100 |
| ముంగమూరు | 12 | 12 | 100 |

### ఇదీ న్యాయం!

14 తేది వేకువ 5 గంటల సమయంలో ఇందుకూరుపేటలో దోసె ఇడ్లీ అమ్ముకునే మారంరెడ్డి కాంతమ్మ ఇంట్లో

—కొరవ 6 వ పేజీలో

NEWLY INTRODUCING

**Colour Televisions**

AND

*Video Cassette Recorders*

Contact :




DEALERS PHONE:5428

**STEREO SOUNDS**
TRUNK ROAD, NELLORE-524001

**WANTED**

WOMEN LECTURER IN HISTORY WITH MINIMUM 55% MARKS AT M. A APPLY & APPEAR FOR INTERVIEW ON 27-6-82 AT 10 A. M. AT THE COLLEGE.

Dr. C. R. REDDY.
CORRESPONDENT

Duvvuru Ramanamma Women's College
GUDUR, Nellore Dist.

**SCHOLARSHIP**
**FOR MONTESSORI TRAINING**
**(WOMEN ONLY)**

Applications are invited from First Class Graduates/Post Graduates in Arts, Literature, Psychology or Philosophy with excellent command in English and Telugu for Training in Montessori methods of teaching young children and subsequent appointment as Teachers. The SCHOLARSHIP covers full tution fees and study materials but not travelling and living expenses during training. Good prospects for the right candidate with zeal and interest in teaching very young children and capable of working with a sence of dedication. Apply with complete Bio - Data to BOX No. 321 Zamin Ryot, Nellore.

ESTD : 1978
Grams : "SURE PASS"
Phones: I.T.I. 5569 Resi 3738

**శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ.**

[ రిజిష్టర్డు ]
[ Recognised by the Govt. of India ]

బారకాసు : : నెల్లూరు-524001

1) డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, 2) డ్రాఫ్ట్స్‌మన్ మెకానికల్, 3) ఫిట్టరు. 4) మోటారు మెకానిక్. 5) ఎలక్ట్రిషియన్. 6) రేడియో మరియు టి.వి. 7) రెఫ్రిజిరేషన్ మరియు ఏర్‌కండిషన్ 8) ఎలక్ట్రానిక్స్ కోర్సులలో శిక్షణ యివ్వబడును.

ప్రతి కోర్సులో 16 సీట్లు మాత్రమే
అడ్మిషన్లు జరుగుచున్నవి, స్త్రీలుకూడా అర్హులు.


—: మా బ్రాంచిలు :—

1) ప్రొద్దుటూరు - ఆర్. టి. సి. బస్టాండు ఎదురుగా
2) కర్నూలు - బి. క్యాంపు
3) అనంతపురం - సి. 1. ఇండస్ట్రియల్ ఎస్టేటు.

Rtn. పొమ్మిన సుబ్రహ్మణ్యం
ప్రెసిడెంటు

గమనిక : యిప్పటివరకు మా ఐ. టి. ఐ. లో పాస్ అయిన విద్యార్థులు శ్రీహరికోట షార్ ప్రాజెక్టు, పంచాయితీరాజ్ ఇతర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగము చేయుచున్నారు.

The New ALLWYN 2000SL series Refrigerators



Dealers & Service Contractors
**BABU ELECTRONICS**
KAPU STREET, NELLORE
PHONE - 4212.
FITTED WITH HITACHI - JAPAN COMPRESSOR

